## గృహ రుణాలపై ఎస్బీఐ బాదుడు

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే నూతన రుణ గ్రహీతలపై మాత్రమే 25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) పెంచుతున్నట్లు శనివారం వెల్లడించింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు వెల్లడించింది. ముఖ్యంగా సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న ఖాతాదారులపై ఇది ఎక్కువ ప్రభావం చూపనుందని తెలిపింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వడ్డీ రేట్లను పెంచింది. ఇతర బ్యాంక్‌లు కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకొవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాల వ్యవధిని బట్టి ఉండనుంది. ఇప్పటివరకు ఎస్బీఐ గృహ రుణ రేట్లు 7.50 శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా పెంపునతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. సిబిల్ స్కోరు తక్కువగా ఉండేవారికి ఇకపై అధిక వడ్డీ రేట్లను చెలించాల్సి ఉంటుంది."సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు" అని ఎస్బీఐ వర్గాలు స్పష్టం చేశాయి. యూనియన్ బ్యాంక్ రుణ రేట్లు గతంలో 7.35శాతం ప్రారంభం కాగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45 శాతానికి చేర్చింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటును 5.5 శాతానికి తగ్గించింది. అయినప్పటికీ బ్యాంక్‌లు వడ్డీ రేట్లను పెంచడం ఆర్థిక వ్యవస్థలో బలహీనత సంకేతాలను స్పష్టం చేస్తోన్నాయి.


www.asthram.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి

# అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
20 ఆగస్టు 2025
హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-




### మతం ఆధారంగా రిజర్వేషన్లకు

# బీజేపీ వ్యతిరేకం

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా జరగడం లేదు
- ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

### ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగువాడిని


# గెలిపించుకుందాం



- ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి
- ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది
- రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు
- తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి

హైదరాబాద్

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో - మిగతా3లో



### అమెరికా సుంకాల ప్రభావం..
### రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

- టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు
- ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే
- ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు



### ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

- 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం
- నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదికలో వెల్లడి



### నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారు.
- రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారు.

### సైబర్ మోసగాళ్ల నుండి

# రూ.5489 కోట్ల స్వాధీనం

- 12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్
- 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్
- సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షలో అధికారుల వెల్లడి
- ఆ సొమ్మును త్వరగా బాధితులకు అందేలా రూల్స్ ను సులభతరం చేయాలని ఆదేశం
- మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన కేంద్ర మంత్రి




హైదరాబాద్

సైబర్ మోసాలపై స్థానిక భాషల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరిన బండి సంజయ్‌సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలను - మిగతా3లో



### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- ఇండియా కూటమి తరపున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి

జీఎస్టీ కౌన్సిల్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

జీఎస్టీ స్లాబ్ రద్దు అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటోందని విమర్శ

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయన్న కేటీఆర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేతల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్న కేటీఆర్



హైదరాబాద్

ధరల తగ్గింపుపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటోందని, కానీ ధరల తగ్గింపుపై చిత్తశుద్ధి లేదని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే అన్ని వస్తువుల ధరలు - మిగతా3లో



### మిగ్-21 విమానాలకు వీడ్కోలు...

- ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!
- భారత వాయుసేనలో ఒక శకం ముగింపు.. చివరిసారిగా గాల్లోకి మిగ్-21
- సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్
- 1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం
- ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు

# యూరియా కష్టాలు

- విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారు
- రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు



హైదరాబాద్

రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుంది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టీ రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకు రావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై - మిగతా3లో



# సి.ఐ.ఎల్ ప్రధాన కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల భారీ ప్రదర్శన ను జయప్రదం చేయండి.

**సెప్టెంబర్ 15 న కోల్ కత్తా**

**- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్.**




**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 19** బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచాలని, సి.పి.ఆర్.ఎం.ఎస్ స్కీం లో మార్పులు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ మైన్స్ పెన్షన్ -1998 స్కీం సవరించి కరువు భత్యం తో కూడిన పెన్షన్ పెంచాలని, కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికల్ స్కీం లో మార్పులు చేసి అధికారులకు, ఉద్యోగులకు ఒకే రీతిన వైద్య సదుపాయం కల్పించాలని ఇతర సమస్యల పరిష్కారం కొరకు 15 సెప్టెంబర్ 2025 న కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని సోమవారం రాత్రి ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి కే సింగ్ రాథోర్ జూమ్ మీటింగ్ లో నిర్ణయం చేసినారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ మీటింగ్ లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పాల్గొని ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపామని ఆయన అన్నారు. కనుక సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన సిపి






**- యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 19** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్కోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24ఐ7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు. సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి







**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 19** ఈరోజు సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. సిపి వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్ సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ ఉన్నారు.

# ఆశా వర్కర్ల కు పారితోషికం వద్దు, కనీస వేతనం ఇవ్వాలి

**పీహెచ్సీ ముందు సిఐటీయు ధర్నా డాక్టర్కి వినతి పత్రం** సామాన్యుడి ఆస్ట్రాలజీ, ఆగస్టు 19 :- గుండాల మండల కేంద్రంలో, మంగళవారం వారం రోజున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తమకు పారితోషకం వద్దని ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని కోరుతూ పిహెచ్సి ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక డాక్టర్ సుధీర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. తమకు ప్రతి నెల వేతనం సక్రమంగా చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ 20 తారీకు గడుస్తున్నప్పటికీ వేతనం ఇవ్వలేదని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట దాటి వేసిందని అందుకనే ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, 30 న హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు వజ్జ సుశీల తెలిపారు. జబ్బ ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తమతో వెట్టి చాకిరీ చేయిస్తున్నదని కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమం పూనేమ్ సరోజ, ఊకె విజయలక్ష్మి, లక్ష్మీనరసమ్మ కల్తీ వసంత ,వినోద,



ఈశ్వరి ఈసం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


## సేఫ్టీ లేని ఎర్త్ రాడ్లు స్పందించని అధికారులు



**సామాన్యుడు అస్త్రం (ఆగస్టు 19)** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం బద్రు తండా గ్రామపంచాయతీ భీమ్లా తండా లో అధికారుల నిర్లక్ష్యం వల్ల కొందరికి అపాయం జరిగా ప్రమాదం ఇంటింటికి విద్యుత్ సరఫరా చేసే క్రమంలో అధికారులు చిన్నపిల్లలు తిరిగే ప్రాంతంలో కరెంటుకు సంబంధించిన ఎర్త్ వైర్లు వేయడం దానికి సేఫ్టీ అంటే ఏమీ లేకపోవడం ప్రజలు ఎవరైనా చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో ఉంది దానిని ఎవరైనా పట్టుకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కనుక ఇప్పటికైనా విద్యుత్అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని సేఫ్టీ ఫినిషింగ్ వేయాలని ప్రజలు కోరుతున్నారు

## విధి దీపాలు, పారిశుద్ధ పనులు లేక ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని ఉన్న గ్రామ ప్రజలు

**పట్టించుకోని అధికారులు**





**సామాన్యుడి అస్త్రం ( ఆగస్టు 19)** గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న గాంధీ మహాత్ముని మాటలు ప్రస్తుతకాలంలో మంట కలిసి పోయాయి.అందుకు నిదర్శనమే ఈ వినోభానగర్ గ్రామం. మా గ్రామంలో గత కొన్ని నెలలుగా అటకెక్కిన పారిశు ధ్యం, వీధి దీపాల పనులు ...వర్షాల కారణంగా ఇంకా ఎక్కువైనా మురికి నీరు, చెత్త చెదారం. ఒక వైపు దోమల బెడద మరొక వైపు విష పురుగులు, పాముల భయంతో ప్రజలు బిక్కు బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టి పెట్టి మా గ్రామానికి వీధి దీపాలు మరియు పారిశుద్ధ పనులు చేసి మమ్మల్ని రక్షించగలరని వేడుకుంటున్న ప్రజలు సమస్యను తీర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు

## వైరా నియోజకవర్గానికి ఐటీఐ (ఏటీసీని) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**??ఇచ్చిన మాట మేరకు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ...ప్రపంచస్థాయి టెక్నాలజీతో ప్రారంభమవుతున్న ఏటీసీని వైరా నియోజకవర్గానికి మంజూరు చేయించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్**



**సామాన్యుడి అస్త్రం (ఆగస్టు19)** విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీకి అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలకు ఏఐ టెక్నాలజీ జోడించి అధునాతన సాంకేతికతతో ఏటీసీ ( అడ్వాన్స్?డ్? టెక్నాలజీ సెంటర్?)లుగా అప్?గ్రేడ్? చేసింది. ఈ సందర్భంగా నేడు వైరా నియోజకవర్గం ఏన్కూర్ మండలం తుతకలింగన్నపేట్ గ్రామపంచాయతీ వద్ద ఏటీసీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అనంతరం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తేనున్నాయని అన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని...అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని...ఇప్పుడు పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను,ఏఐ టెక్నాలజీని యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఏటీసీ లుగా అప్గ్రేడ్ చేసిందని వెల్లడించారు

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం**





చిరుజల్లులో 186 వ ఫోటోగ్రఫీ వేడుక సందర్భంగా ఇల్లందకుంట మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఆనంద సమయంలో ఫోటోగ్రఫీ వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు అనగోని రమేష్ ఉపాధ్యక్షులు వట్టేపల్లి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి పరకాల వంశీకృష్ణ క్యాషియర్ బోయిన నవీన్ కుమార్ ఆర్గనైజర్ నేరెళ్ల భాస్కర్ మరియు మండల ఫోటో వీడియో గ్రాఫర్ మిత్రులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం** దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మన ప్రియతమ నాయకురాలు పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీకీ కొండంత అండ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ మాట్లాడుతు కొండాసురేఖ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజా పాలనలో ప్రజలకు సేవ చేసేభాగ్యం కల్పించాలని ఆ దేవుణ్ణి కోరుకోవడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్,



తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.


# విజయ్ కుమార్ పై నర్సారెడ్డి చేసిన ఆరోపణలన్ని పచ్చి అబద్ధం

**ఆధారాలతో సహా చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి చూపించిన విజయ్ కుమార్**

**నర్సారెడ్డి చేసిన తప్పును కప్పి పుచ్చు కోడానికే విజయ్ కుమార్ పై అబద్ధాపు ప్రచారం**

**ఒక దళితున్ని రాజకీయంగా ఎదురుకోలేక కొంతమంది బీ ఆర్ ఎస్ రెడ్లతో నర్సారెడ్డి కుట్ర చేస్తున్నారు**

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 19** కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ పై నిన్న తూముకుంట నర్సారెడ్డి చేసిన ఆరోపణలన్ని పచ్చి అబద్ధం అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ఆధారాలతో సహా వివరించిన విజయ్ కుమార్ మరియు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. మంగళవారం రోజున హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ నీవాసంలో కల్సి మాట్లాడారు. ఒక దళిత నాయకుడైన విజయ్ కుమార్ నీ నిజాయితీగా ఎదురుకునే శక్తి లేక కొంత మంది రెడ్లను వెనుకాల వేసుకొని నర్సారెడ్డి కుట్ర పన్నుతున్నాడని నియోజకవర్గ సీనియర్ నాయకులు అన్నారు. విజయ్ కుమార్ పై చేసిన భూ కబ్జాలు, సెటిల్మెంట్ లు, బెదిరింపులు లాంటి వన్నీ పూర్తి గా అబద్ధం ని వారు అన్నారు. విజయ్ కుమార్ నిజాయితీ గల నాయకుడని, తను ఎంతో మంది నిరుపేదలకు ఆర్థికంగా సహాయం చేసిన గొప్ప మానవతా వాది అని అన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఆయన పై లేనిపోనివణ్ణి అంటగడుతున్నారని అన్నారు. ఎవరు ఎన్ని చెప్పిన అధిష్టానానికి ఎవరు ఏంది అనే విషయం తెలుసనీ



అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎక్స్ ఎంపీపీ నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, తుప్రాన్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జగదేవపూర్ ఎక్స్ సర్పంచ్ రాహుల్ రెడ్డి, ములుగు మండల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, ప్రవీణ్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నే కృప, ఆత్మ కమిటీ డైరెక్టర్ బ్రహ్మం, ఆకారం శ్రీను, ఉప సర్పంచ్ నర్సింగారవు, సీనియర్ నాయకులు నాగరాజు, బ్రహ్మమ్, నర్సంపల్లి నాగరాజు, భాను చందు కరుణాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు





**....జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు**

**యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు.**

**రాజన్న సిరిసిల్ల (సామాన్యుడి అస్త్రం):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు . అంతేకాకుండా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

# ఘనంగా కొండా సురేఖ గారి జన్మదిన వేడుకలు

**దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీకీ కొండంత అండ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ మాట్లాడుతు కొండాసురేఖ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజా పాలనలో ప్రజలకు సేవ చేసేభాగ్యం కల్పించాలని ఆ దేవుణ్ణి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు



## మామిడి పల్లిలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణి

**జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నందిగామ మండలం గుడి మామిడిపల్లి గ్రామపంచాయతీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు మరియు వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, రమేష్,ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ అదెట్ల శివ సాయి తరుణ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ కుమార్ మరియు చిర్ర రామచందర్, చిర్ర శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు...

## యూరియాను వెంటనే సరఫరా చేయాలి:

**సీఎం రేవంత్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చుల శ్రీకాంత్** రాష్ట్రంలో నెలకొన్న యూరిత కొరతపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు 8.30లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయింది. దాదాపు 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంజూరు చేసిన యూరియాను కేంద్రం వెంటనే సరఫరా చేయాలి. ఈ విషయంపై మంత్రి తుమ్మల కేంద్రానికి పలుమార్లు లేఖ రాసినా ఫలితం లేదు' అని అన్నారు.

## కరెంట్ షాక్ తో తండ్రి కొడుకులు మృతి.


**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట జిల్లా**



సిద్దిపేట జిల్లా సందులాపూర్ గ్రామం లో కరెంట్ షాక్ తో తండ్రి కొడుకులు మృతి.మొక్కజొన్న పంటను అడవి పందుల నుండి కాపాడేందుకు పంటకు రక్షణగా వైరు కడుతుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కి వైరు తగిలి తండ్రి గజేందర్ రెడ్డి కుమారుడు రాజేందర్ రెడ్డి అక్కడికక్కడే మృతి. గ్రామంలో ఘటన జరగడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. వర్షాకాలం లో రైతులు పొలాల వద్దకు వెళ్ళినప్పుడు కరెంటు పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరుతున్నారు అలాగే ఇలా పొలాల చుట్టూ జంతువుల కొరకు కరెంట్ తీగలు పెట్టడం చట్టరీత్యా నేరమనీ దీనివల్ల మనుషులకు ప్రమాదాలు ఏర్పడుతయని, విద్యుత్ అధికారులు తప్ప మరెవరు ట్రాన్స్ఫర్ లు ట్టుకోవద్దన్నారు.

## తెలంగాణ బోనాల పండగ ప్రతీక:

**మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ):** కడ్తాల్ మండల పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని,గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000/- రూల ఆలయ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, మంకీ శ్రీను, శ్రీరాములు,కంద నర్సింహ, జంగయ్య,మంకీ మహేష్,ముస్లి మహేష్, చంద్రయ్య, సిద్దిగారి వెంకటేష్,సిద్దిగారి సురేష్ ,ప్రశాంత్, రాము, నాగార్జున, కరుణాకర్, శ్రీశైలం, పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపెల్లి దేవాలయాల, ప్రభుత్వ శిఖం భూములపై ఆర్డీవో కి , కొత్తపల్లి తహసిల్దార్ కి ఫిర్యాదు.

– అక్రమంగా రహదారి ఏర్పాటు చేసిన వారిపై ల్యాండ్ గ్రాబింగ్ మరియు క్రిమినల్ కేసులు పెట్టాలి.

– ఆర్డీవో రెండు రోజులూ పూర్తి స్థాయిలో విచారణ చేసి తాగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ కరీంనగర్ రెవిన్యూ డివిజన్ అధికారి, కొత్తపల్లి తహసీల్దర్ కి పిర్యాదు చేయడం జరిగింది. – అనంతరం బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి (హవేలి) పట్టణ కేంద్రంలోని శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు భూములు,వీరబ్రమ్మేంద్రస్వామి భూములు మరియు ప్రభుత్వ శిఖం భూముల నుండి రహదారి కోసం సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు కొంతమందికి రియల్ స్టేట్ వ్యాపారానికి అనువుగా ఉండేందుకు 33 ఫీట్ల రహదారిని 99 సంవత్సరాలకు 98 లక్షలకు అక్రమంగా లీజకు ఇవ్వడం ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఈ లోజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లీజు పేరుతో కోట్ల రూపాయలకు పైగా చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. దేవాలయాల భూములు, ప్రభుత్వ కుంట శిఖం భూములు లీజుకు ఇవ్వడానికి వీరు ఎవ్వరిని, తీసుకోవడానికి వారు ఎవ్వరిని ప్రశ్నించారు. లీజు ఇచ్చిన వారిపై మరియు లీజు తీసుకున్న వారిపై ల్యాండ్ గ్రాబింగ్ మరియు క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అక్రమంగా తీసిన రహదారిని మూసివేయాలి, ప్రభుత్వ భూములను, దేవాలయాల భూములను రక్షించాలని డిమాండ్ చేసారు .వీరబ్రమ్మేంద్రస్వామి గుడికి సంబంధించిన వారికీ డబ్బులు ఆశ చూపి దేవుని ప్రహరీ గోడ కులగొట్టి పక్క నుండే రహదారి ఏర్పాటు చేయడం సిగ్గుచెటని విమర్శించారు. శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు కమిటీకి సంబంధం లేకుండా కొంతమంది వ్యక్తులకు దేవాలయాల ట్రస్టు వ్యక్తులకు డబ్బులు ఆశచూపి సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఫాతిమా రెడ్డి మరికొంత మంది వ్యక్తులు కలిసి లీజుకు తీసుకోవడం సిగ్గు చేయని విమర్శించారు. లీజు అగ్రిమెంట్ కాపీలో సర్వే నెం. 278/5, 276, 277లో ఈ సర్వే నెంబర్ లు వేశారు వీటిపై సమగ్ర విచారణ




చేయాలి డిమాండ్ చేశారు. ఇందులోనే ప్రభుత్వ కుంట శిఖం భూమి ఉన్నదనీ, కుంట శిఖం నుండే రహదారిని ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. లీజు ఇచ్చిన వారిపై మరియు లీజు తీసుకున్న వారిపై ల్యాండ్ గ్రాబింగ్ మరియు క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# అన్నదాతలకు అన్ని విధాల సహకారం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

డివిజన్ కు నూతన వ్యవసాయ పరికరాలు..

ఏడిఏ రమాదేవితో ఎమ్మెల్యే సమీక్ష..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నియోజకవర్గ పరిధిలోని రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏడిఏ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుల కోసం నూతనంగా వచ్చిన యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయాన్ని ఇలాంటి ఆటంకం లేకుండా ముందుకు నడిపేందుకు తన వంతుకు సహకారాన్ని అందిస్తానని సందర్భంగా ఆయన వెల్లడించారు.

**పరికరాలు ఇవి..**

డివిజన్ కు సంబంధించి నూతనంగా వచ్చిన పరికరాల వివరాలు ఏడీఏ రమాదేవి వివరించారు. బ్యాటరీ/ఫుట్/మ్యానువల్ స్పెయర్ లు 875, పవర్/జ్ఞాపక స్పెయర్ లు165, రోటవేటర్లు 50, కల్టివేటర్/డిస్క్ హారో/ఎంపీ ప్లాన్/కేజ్ వీల్స్/రోటో ప్లెడర్లు 90, సీడ్ కం ఫర్టిలైజర్స్ డ్రిల్ లు 10, బండ్ ఫార్మర్లు (నాన్ పిటిఓ) మూడు, బంటు ఫార్మర్లు రెండు, పవర్ విడర్ నాలుగు, బ్రష్ కట్టర్లు 14, పవర్ టిల్లర్లు ఏడు, మెతి సెల్లర్స్ 5, స్టా బేలర్ లు 18 మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని రైతుల అవసరాలకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రమాదేవితో పాటు నిశాంత్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష

సమీక్షా సమావేశానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు

రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో ఎన్ఆర్ సరిత తదితర స్థానిక అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను మరో 15 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని ఏ ఒక్కటికూడా పెండింగ్ ఉండొద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో అధికారులు మీనామేశాలు లెక్కించకుండా అవసరమైతే ఇతర పనులను పక్కనపెట్టి వెంటనే రేషన్ కార్డుల సర్వే ప్రక్రియతో పాటు అన్ని విషయాలను గ్రహించి వాటిని మూడు వారాల లోపల పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గత రెవెన్యూ సదస్సులకు సంబంధించి షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 3,105 దరఖాస్తులు వచ్చినట్లు సమీక్ష సమావేశాలు అధికారులు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. ఇందులో 1,937 అప్రూవ్ అయ్యాయని మిగతా 1183 డిజెక్టెడ్ అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికీ 548 దరఖాస్తులు పరిశీలించి పూర్తిచేసినట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పూర్తయిన పనులు కూడా పెండింగ్లో ఉన్నట్లు భూభారతిలో కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే తీసుకువచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు



సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అధికారులకు ఆదేశించారు. మిగతా పనులు ఏవైనా ఉంటే వాటిని పక్కన పెట్టాలని ముందుగా రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టిందని వాటిలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఎమ్మెల్యే కరాకండిగా సూచించారు. అదేవిధంగా రెవెన్యూ పరిపాలన పరమైన విషయాలను ఈ సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే శంకర్ చర్చించారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు..

# షాద్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్ బహుకరణ..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లయన్స్ క్లబ్ అఫ్ సేవా సంకల్ప్ ప్రెసిడెంట్ లయన్ రవి కుమార్ ఆధ్వర్యంలో నేడు స్థానిక బుగ్గరెడ్డి ఫంక్షన్ హాల్ షాద్ నగర్ నందు రిజియన్ చేర్మెన్ ఏ.మనోహర్ రెడ్డి సహకారం తో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ షాద్ నగర్ గ్రంథాలయం చైర్మన్ లయన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి సమక్షంలో విద్యార్థిని జాహ్నవి కి సైకిల్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ రాజేందర్ రెడ్డి,లయన్ అశోక్, లయన్ సతీష్, లయన్ వెంకట్, గ్రంథాలయం వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డికి ఘన సన్మానం**

లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ షాద్ నగర్ రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డి సేవలు ఇలాగే మరెందరికో




ఉపయోగపడాలని,ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ




వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు...


## గీతకార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**సామాన్యుడి అస్త్రం భువనగిరి జిల్లా**



గీతకార్మికుల కష్టాలు, ప్రాణాపాయం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న అన్నారు. యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరులో గీతకార్మికుడు నల్ల మాస శంకరయ్య గౌడ్ (58) చెట్టు ఎక్కి కల్లు తీయడంలో జారి మృతి చెందిన ఘటనపై స్పందించిన ఆయన, భువనగిరి ఏరియా హాస్పిటల్లో మృతదేహాన్ని వీక్షించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అన్ని విధాల సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. గీతకార్మికుల జీవన భద్రత కోసం ప్రత్యేక పథకాలు రూపొందించి, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## హిందూ జ్ఞానవేదిక ప్రబోధా సేవా సమితి, చేర్యాల శాఖ



**జనగామ,ఆగస్టు 19 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా పల్లకీ ఊరేగింపు శ్రీశ్రీశ్రీ భగవాను స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరా వారి దివ్య ఆశీస్సులతో, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జనగామ జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలలో భాగంగా నేడు స్వామివారి పల్లకీ ఊరేగింపు కార్యక్రమం వీవర్స్ కాలనీ ప్రధాన వీధులలో భక్తుల సందడిలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా భజనమండళులు, చిన్నారుల కృష్ణ వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం.. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది (జ్ఞాన అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి) ఈ పూజా కార్యక్రమంలో చేర్యాల భువనగిరి జనగామ కమిటీ అధ్యక్షులు పంచాక్షరి, దేవేంద్ర, శ్రీనాథ్, ఉపేందర్ , లింగస్వామి, యాదగిరి మెరుగు రామరాజు, ఎదునూరి రాజు,లావణ్య, శ్రీవాత్సవ్, శ్రీవిద్య రమాదేవి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వీవర్స్ కాలనీ ప్రముఖులు జనగామ మున్సిపాలిటీ 11 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగందుల వెంకటేష్, 12 వ వార్డు అధ్యక్షుడు వంగ యుగేందర్ ప్రముఖులు చిలుమోజు సోమయ్య, చేర్యాల కమిటీ అధ్యక్షులు పంచాక్షరి ,దేవేందర్, శ్రీనాథ్ రామరాజు, సాయిరాజ్ లావణ్య కవిత లత, రమాదేవి, రజిత లక్ష్మి, శ్రీవాత్సవ్,ఋషి,శ్రీజ, లింగస్వామి,బుచ్చిబాబు,శంకరయ్య, ముఖ్య అతిథిలుగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## గానుగుపహాడ్ చీటకోడూర్ వంతెన ల కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తాము

యాసారపు కరుణాకర్




**జనగామ,ఆగస్టు 19 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 20 వ రోజు కు చేరుకున్న సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు కరుణాకర్ ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం,అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రజల ప్రాణాలు పోతే నే బ్రిడ్జి ల నిర్మాణం చేస్తారా అని అన్నారు గానుగుపహాడ్ వంతెన పనులు మధ్యలో ఆపిన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెడతారా లేక బిల్లు చెల్లిస్తారా అని అన్నారు.అవసరమైతే చర్యలు తీసుకోవాలని హై కోర్టు తలుపు తట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు.ఈ రోజు నిరాహారదీక్షలో రామచంద్ర గూడెం సర్పంచ్ పయ్యావుల కుమార్ ,పయ్యావుల శ్రీశైలం మేకల శ్రీను ,పయ్యావుల రవి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై మొగ్గు చూపాలి

రైతులకు సరిపడా యూరియా అందుబాటులో

ఎరువుల షాప్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్..** నానో యూరియాపై రైతులు ముగ్గులు చూపాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. షాద్నగర్ లోని పరిగి రోడ్డు ఈడెన్ ప్లాజా సమీపంలోని మనగ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్ ను మరియు ఈ పాస్ మెషీన్ ను పరిశీలించడం జరిగింది. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని యూరియా పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది . అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించమని అధికారులకు చెప్పడం జరిగింది మరియు రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని చెప్పడం జరిగింది . కార్యక్రమంలో షాద్నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఏవో టెక్నికల్ శోభారాణి ,మన గ్రోమోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది...

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# సినీ పరిశ్రమ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరైంది కాదు.

**తమ్మారెడ్డి భరద్వాజ లాగా సినీ పరిశ్రమ పెద్దలందరూ కార్మికులకు అండగా నిలవాలి**

**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** గత పదహారు రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు సుమారు 15000 మంది కార్మికులు తమ వేతనాల పెంచాలని, పెంచిన వేతనాలను సకాలంలో చెల్లించాలని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నా నిర్మాతల మండలి, అటు ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని, వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా షూటింగ్‌లు, పోస్ట్-ప్రొడక్షన్ పనులన్నీ నిలిచిపోయాయి అని, దీనివల్ల కార్మికులు ఇబ్బంగులు ఎదుర్కొంటున్నారని, ఈ సమ్మె కేవలం ఒక తాత్కాలిక వివాదం మాత్రమే కాదనీ , తెలుగు చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసమానతలకు, కార్మికుల పట్ల ఉన్న నిర్లక్ష్యామే అన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో సుమారు 24 క్రాఫ్టలలో 15,000 మందికి పైగా రిజిస్టరైన కార్మికులు పనిచేస్తున్నట్లు, వీరిలో సాధారణ కార్మికుల నుంచి లైట్ బాయ్స్, డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, ఫైటర్స్, డ్యాన్సర్స్ వరకు అనేక మంది ఉన్నారని,ఈ కార్మికులందరూ సినీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ, అనేక కష్ట నష్టాలు పడుతుంటే, స్టార్ హీరోల రెమ్యునరేషన్లు ఆకాశాన్ని అంటుతున్నాయి, అగ్ర హీరోలు సినిమాకు రూ 80 కోట్ల నుంచి రూ 150 కోట్లు తీసుకుంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. హీరోయిన్లు కూడా ఒక్కో సినిమాకు రూ 5 కోట్ల నుంచి రూ 10 కోట్ల వరకు పారితోషికాలు అందుకుంటున్నారు. కానీ కాయా కష్టం చేసే కార్మికులకు మాత్రం వేతనాలు పెంచకపోవడం దారుణం అన్నారు. ఒక సినిమా బడ్జెట్‌లో ఎక్కువ భాగం హీరో, హీరోయిన్ల, దర్శకుల రెమ్యునరేషన్‌లకే కేటాయిస్తున్నప్పుడు, కార్మికుల వేతనాలను పెంచడానికి నిరాకరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.కార్మికులకు పని ప్రదేశంలో భద్రత. ప్రమాదాలు జరిగినప్పుడు సరైన పరిహారం, వైద్య సదుపాయాలు అందడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం బీమా, ఆరోగ్య భద్రత వంటి కనీస సౌకర్యాలు కూడా లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.సినీ పరిశ్రమలో పెద్దలు అందరూ తమ్మారెడ్డి భరద్వాజ లాగా కార్మికులకు అండగా ఉండాలి. కార్మికులు పదహారు రోజులుగా సమ్మె చేస్తున్నా ఇంకా నిర్మాతల మండలి సమస్య పరిష్కరించకుండా జటిలం చేయటం సరైంది కాదు. వెంటనే కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని కోరారు..



# వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న రైతు పాము కాటు వేసింది:





**పాము కాటు వేసిన రైతు కేశని యాదయ్య నీ ఉస్మానియా హాస్పిటల్ లో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి పరామర్శించారు**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఆగస్టు 19 కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ):** కడ్తాల్ పట్టణ కేంద్రంలో ని ముదిరాజు సంఘం అధ్యక్షుడు కేశని యాదయ్య సోమవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురికావడం జరిగింది. పాము కాటు వేసిన వెంటనే భయపడకుండా పాముని చంపి తన వెంటనే తెచ్చి పట్టణ కేంద్రంలో ఉన్న డాక్టర్లకు చూపించాడు. ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక డాక్టర్లు సోమవారం రాత్రి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి పంపారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి లక్ష్మీనరసింహారెడ్డి మంగళవారం ఉస్మానియా హాస్పిటల్ కు వెళ్లి యాదయ్యను పరామర్శించారు. ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఆదర్యా చెందవద్దని తెలిపారు. యాదయ్య తో మాట్లాడి పాము కాటు వేసినప్పుడు భయపడకుండా ధైర్యంగా ఉండడం గొప్ప విషయం హాస్పిటల్ లో డాక్టర్లతో మాట్లాడి ప్రాణాపాయం ఎలాంటిది లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు తెలిపినట్లు తెలియజేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు చెప్పారు. ఎంతోమంది రైతులు ఇలాంటి ప్రమాదాలకు గురవుతున్నట్లు కులాలలో పనిచేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కడ్తాల్ మండలంలో పాము కాటుకు విరుగుమందు అందుబాటులో లేనందున ప్రజలు చాలా ఇబ్బంది కి గురవుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి వెంటనే సరైన ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

# నిరుపేద కుటుంబంలో ఇంటి యజమాని మృతి చెందితే 20వేల రూపాయల ప్రభుత్వం ద్వారా పొందండి

- **జాతీయ కుటుంబ లబ్ధి పథాన్ని పారిశ్రామిక ప్రాంతంలో అవగాహన కల్పించండి**
- **ప్రజల్లో చైతన్యం చేకూర్చి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అర్హులకు ఈ పథకం కింద సహాయం అందించండి**
- **రామగుండం తాహాశిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 19** కుటుంబ యజమాని (పోషణ కోసం ఆదాయం సంపాదించే వ్యక్తి) ఏదైనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) ద్వారా 20,000 ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం రోజున రామగుండం తహాశీల్దార్ శ్రీ పాద ఈశ్వర్ కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్, గడప శ్రీకాంత్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ రోజంత కష్టపడినా తినడానికి తిండి లేక,కట్టుకోవడానికి బట్ట లేక,నివాసానికి సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతూ శ్రమని నమ్ముకుని బ్రతుకులీడుస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని అలాంటి కుటుంబంలో కుటుంబ పోషణకై ఆరుగాలం కష్టపడుతున్న కుటుంబ పెద్ద ఏదైనా అనుకోని ప్రమాదంలో మరణిస్తే వారికి బాసటగా (ఎన్ ఎఫ్ బి ఎస్) జాతీయ కుటుంబ లబ్ధి పథకం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి అందుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం గురించి చాలామందికి తెలియకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మండలాల పరిధిలోని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సరిగా అమలుకాని తరుణంలో 100 రోజుల పని దినాలలో కేవలం 40,50 రోజులు మాత్రమే పని దొరుకుతుందని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ, విష రసాయనాల వినియోగంతో కూలి పని చేసుకొనే వారికి పని దొరక్క వారి జీవన విధానం దుర్భరమవుతుందని ఆయన అన్నారు. గ్రామీణ పట్టణ బీద కుటుంబాలు సరైన పని దొరక్క పోషణకు సరిపడే ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో పని చేస్తున్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుందని ఆయన అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ పథకం అనుకొన్న టార్గెట్ చేరక అవగాహన లేక నిరాదరణకు గురై అమలు బలహీనంగా మారిందని, కొద్దిమంది సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బాధిత కుటుంబాలకు ఈ పథకం అమలు చేయాలని మొదటి నుండి కోరుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికీ చాలా మంది సామాజిక కార్యకర్తలకు, ప్రజా సంఘాలకు, దళిత, ఆదివాసీ సంఘాలకు , ప్రజా పక్ష రాజకీయ పార్టీలకు కూడా ఈ జాతీయ కుటుంబ లబ్ధి పథకం గురించి సమాచారం లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్.ఎఫ్.బి.ఎస్ కింద అందించే సహాయం మొత్తాన్ని రూ. 10,000/- నుండి రూ. 20,000/- కు పెంచిందని ఆయన పేర్కొన్నారు.( ఇది 12.04.2017 నుండి అమలులోకి వచ్చింది, జీ. ఓ ఎం స్ నెంబర్ .25, తేది 12.04.2017). ప్రస్తుతం ఈ పథకానికి అవసరమైన మొత్తం నిధిని కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్న ఈ విషయాన్ని పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కలిగిస్తూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సహకరించాలని, జిల్లాలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిన్న చితకా పనులు చేసుకుని జీవించే వారు ఎక్కువ శాతం ఉన్నారని, దురదృష్టశాత్తు వల్ల ఇంటి పెద్ద కోల్పోయి కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేని కుటుంబాలను ఎన్నో చవి చూశామని కావున అలాంటి వారి కోసం ఉన్న జాతీయ కుటుంబ లబ్ధి పథకం అర్హులైన వారికి అవగాహన కల్పించకుంటే ఆ పథకం ఉండి లేనట్టే అని ఆయన అన్నారు. కనుక నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రచారంలోకి తీసుకరావాలని మీ సమక్షంలో ఈ వినతిపత్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి అర్హులైన వారికి కచ్చితంగా పథకం అమలు చేస్తామని పేర్కొన్నారు



# హుజురాబాద్ పట్టణంలో పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి సేవ కార్యక్రమం.

**హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర.**

**ముఖ్య అతిథులుగా సిఐ కరుణాకర్.**



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు 19వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు ఊరులోని వారందరికీ ఎరక పరుచుట ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నాము తెలియజేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేసి చాలా గొప్ప కార్యక్రమము అని ఇందులో పాల్గొనడం మా అదృష్టమని తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజురాబాద్ సీఐ కరుణాకర్ పాల్గొని స్వామివారికి ఖాయా కర్పూరం సమర్పించి పల్లకి మోశారు సీఐ మాట్లాడుతూ చాలా గొప్ప కార్యక్రమము ఇందులో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రావణ్ రాజు, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, రామస్వామి రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ్, శివ సాయి, ఫణిందర్, బోయినపల్లి సంతోష్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ, మౌనిక, అక్షర, అద్వితీయ, నక్షత్ర, ఆశ్రిత ఆరాధ్య, గోదావరిఖని దివ్య, స్రవంతి, రాకేష్, మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, భక్తులు కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కుకున్న తహసిల్దార్ సర్వేయర్:

**50,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన తహసిల్దార్ లలిత**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఆగస్టు 19 కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్లు):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఒక రైతు తమ అమ్మమ్మ కు చెందిన భూమిని నమోదు చేసేందుకు రికార్డులో తప్పొప్పులను సరి చేసేందుకు ఒక రైతు వద్ద రూ. 1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసిల్దార్ చింతకింది లలిత సర్వేయర్ కోట రవి ఈ మేరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి విషయం తెలిపి నా నుండి లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేశారు. అని ఎసిబి అధికారులకు తెలిపారు. వెంటనే ఏసీబీ అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయం చేరుకొని దాడులు నిర్వహించారు. బాధితుడు నుండి 50 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ తహసిల్దార్ లలిత సర్వేయర్ రవి వెంటనే ఏసీబీ అధికారులు వారిని రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

**జనగామ,ఆగస్టు 19 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

తేదీ 20:08:2025 (బుధవారం) నాడు ఉదయం 10:00 గంటలకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి కొమురవెల్లి చేరుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ.మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చేర్యాలలో రేణుక గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు.



# (సర్పంచ్ సోరెడ్డి మోహన్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే సోదరుడు)

**కృష్ణ కిషోర్ రెడ్డి**

**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా,బేస్తవారిపేట మండల పార్టీ అధ్యక్షుడు, అక్కపల్లె సర్పంచ్ సోరెడ్డి మోహన్ రెడ్డి మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకొనుచుండగా మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారితో పాటు బేస్తవారిపేట పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, సొసైటీ బ్యాంకు చైర్మన్ గుంటక నరసింహా, బీసు అరుణ్ కుమార్ పట్టణ నాయకులు, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు










# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.




# ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
# తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ రాజూఎ ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



# బోనాల పండగలో శంకరన్న డాన్స్ అదరహో..

**మైసమ్మా.. కాపాడమ్మా**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**ఘనంగా కేశంపేట చర్ల మైసమ్మ బోనాలు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్..** మైసమ్మ తల్లి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ చర్ల మైసమ్మకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొక్కుకున్నారు. కేశంపెట గ్రామంలో చర్ల మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ఆ తల్లిని దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న అనంతరం బోనాల వేడుకల సందర్భంగా డప్పు వైద్యాల మధ్య పోతురాజుల సందడితో ఎమ్మెల్యే భక్తుల కోరిక మేరకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప



మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# అన్నదాతల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం దారుణం

**పోలాడి రామారావు.**

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** ఎరువుల కోసం రోడ్డెక్కి అన్నమో రామచంద్రా అంటూ ఆర్తనాదాలు చేస్తున్న రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. మంగళ వారం కరీంనగర్ లో రైతు ప్రజా సంఘాల నాయకుల తో కలిసి నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడారు.వానా కాలం పంటలకు యూరియా వేయాల్సిన కీలక తరుణం లో వ్యవసాయ సహకార సంఘాలకు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు వస్తున్న యూరియా ఏమాత్రం సరిపోవడం లేదని డబ్బులు ఇచ్చి కొనుక్కొనే యూరియా కు కూడా ఇంత కొరత ఉంటే పంటల సాగు ఎలా సాధ్యమని రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పట్ల రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్లో దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 5 లక్షల టన్నులు మాత్రమే కేంద్రం ఇవ్వగా ఇచ్చిన యూరియా నిల్వలను సైతం రైతులకు పంపిణీ చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవ్వడం తో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి ధర్నాలు, రాస్తా రోకో ల తో నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇచ్చే ఒకటి రెండు బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడి సోమ్మ సిల్లి హాహాకారాల తో ఆర్త నాదాలు చేస్తుండటం పరిస్థితికి అద్దం పడుతుందని ఈ పరిస్థితికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి తక్షణమే సరి దిద్దక పోతే అన్నదాతల తిరుగు బాటు తప్పదని 4 రోజుల్లో పరిష్కారం చూపక పోతే రైతుల తో కలిసి ప్రభుత్వాలను స్తంభింప జేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు.



# జనగామ పట్టణంలోని పెచ్చులూడిపోతున్న బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని,

**మెట్ల దారిని పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతు సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మెమోరాండం**

**జనగామ,ఆగస్టు 19 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వరకు కాజీపేట హైదరాబాద్ రైల్వే క్రాసింగ్ కోసం ఏర్పాటుచేసిన బ్రిడ్జి పెచ్చులూడి పోతున్న దాన్ని మరమ్మత్తులు చేపట్టాలని అలాగే రైల్వే క్రాసింగ్ లైన్ కు ఇరువైపులా ఉన్న మెట్ల దారి మొత్తం పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి ఎండి హజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య జిల్లా కార్యాలయ కార్యదర్శి బండ సౌందర్య నాయకులు గాజుల నాగరాజు ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా కు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి మాట్లాడుతూ గత 38 సంవత్సరాల క్రితం జనగామ పట్టణంలోని పట్టణాన్ని రెండుగా విడదీసిన రైల్వే లైన్ దాటడం కోసం భారీ వాహనాల వల్ల రాకపోకలు ఇబ్బందులు కాకుండా ఉండటం కోసం ప్రమాదాల నివారణ కోసమని నాటి ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేపట్టిందని అన్నారు. నాటినుండి సంబంధిత రహదారుల శాఖ అధికారులు బ్రిడ్జికి ఎలాంటి మరమ్మత్తులు చేపట్టలేదని ఫలితంగా బ్రిడ్జి ఎక్కడికక్కడ పగుళ్లు పట్టి పెచ్చులూడిపోతున్నాయి ముఖ్యంగా మెట్ల దారులు కూలిపోయి శిథిలావస్థలో ఉన్న



పట్టించుకోవడంలేదని కలెక్టర్కు వివరించారు .దీనితోపాటు బ్రిడ్జి పైన 42 లైట్లు ఉంటే కేవలం 10 లైట్లు మాత్రమే వెలుగుతున్నాయని చీకటిలో రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు లైట్లు లేకుండా ఉండడం వల్ల రోగులు రోగుల కోసం వచ్చే బంధువులు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ రోడ్డుపై ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బ్రిడ్జ్ సైడ్ వాలు ఇరువైపులా రాగి చెట్ల మొక్కలు పెరిగిన విషయం సందర్భంలో మున్సిపల్ అధికారులు కేవలం కొమ్మలు కొట్టేసి తల్లి వేరును కాండాన్ని తొలగించ పోవడం వల్ల అవి పెరిగి పెద్దయి బ్రిడ్జి భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదం కూడా సంభవించవచ్చునని అన్నారు.తక్షణం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి మరమ్మత్తులు చేపట్టాలని అలాగే మెట్ల దారులను పునర్నిర్మానం చేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగింది

# పీ.ఎస్ భోనంగిలో ఆక్రమణలో చర్యలేవీ

**- ఫిర్యాదులున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**- ఆక్రమణలకు అండగా కూటమి మీసాల రాయుడు**

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** పరవాడ మండలం పిఎస్ భోనంగిలోని ఆక్రమణపై రెవెన్యూ అధికారుల స్పందన కరువైంది. సర్వేనెంబర్ 2/5లోని ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు యదేచ్ఛగా నిర్మాణాలు జరుపుతున్నారు. సుమారు అరెకరా స్థలంలో 8 షెడ్లు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోలేదు. స్థానికులు స్వయానా తహసీల్దారుకు పిర్యాదు చేసినా దానికి స్పందన లేదు. అక్రమార్కులు మాత్రం యదేచ్ఛగా నిర్మాణాలు జరుపుతున్నారు. ఈ తతంగమంతా లోకల్ కూటమి నాయకుడు మీసాల రాయుడు కను సన్నలలోనే జరుగుతున్నట్లు స్థానికంగా విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఆ మీసాల రాయుడు వెనుక ఎమ్మెల్యే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ స్థలం విలువ సుమారు రూ.2 కోట్లు వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలోనే అక్రమాలు భూకబ్జాలు జరుగుతున్నాయని గగ్గోలు పెట్టిన కూటమి నాయకులే బరితెగించి ప్రస్తుతం ప్రభుత్వ స్థలాల కబ్జాకు పాల్పడడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. మరి ఈ అక్రమం వెనుక ఎమ్మెల్యే ప్రమేయం ఉందా లేదా అన్నది ఆయన అనుచరులే వెల్లడించాల్సి ఉంది. ఇదిలా ఉంటే దీనిపై పీజేఆర్ఎస్



లోనూ, లోకాయుక్త లోను ఫిర్యాదు చేసేందుకు పలువురు గ్రామస్తులు సిద్ధమయ్యారు.

## గ్రానైట్ ఫ్యాక్టరీలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ జీవి)



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పలనాడు జిల్లా, మార్టూరు మండలం, నాగరాజు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హరి సహస్ర గ్రానైట్స్ మరియు శ్రీ ప్రసన్నాంజనేయ గ్రానైట్స్ ఫ్యాక్టరీలను ప్రభుత్వ చీఫ్ విప్ మరియు శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు జీవి మాట్లాడుతూ, ఈ కొత్త గ్రానైట్ ఫ్యాక్టరీలు గ్రామంలో ఉపాధి అవకాశాలను పెంచుతాయని, స్థానిక యువతకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కొవ్వెత్తుల ర్యాలీ.




**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. కొత్తపేట నియోజకవర్గం. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవలికతవకలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో భాగంగా బిజెపి ఎలక్షన్ కమిషన్ కి వ్యతిరేకంగా కొత్తపేటకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు కాశి ఆధ్వర్యంలో "వోట్ చోర్ - గద్ది చోడ్" నినాదాలతో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రౌత్ ఈశ్వరరావు కాశి మాట్లాడుతూ దేశంలో బిజెపి పరిపాలన సాగించడం దాని వెనక దొంగఓట్లు తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాత్ర కీలకమన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషనర్ కూడా సహాయం చేయటం చాలా దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గ్రంధి శేషగిరిరావు, రావులపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుప్పాల రాంబాబు , కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు పల్లి విజయ్ కుమార్, కోట వాసు ఊడిమూడి తమ్మిరాజు , పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ గ్యారేజ్ బురదమయం, జారిపడి గాయపడుతున్న ఉద్యోగులు



**( సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా గిద్దలూరు ఆర్టీసీ గ్యారేజీలో జారిపడి వీరమ్మ అనే కండక్టర్ తీవ్రంగా గాయపడింది. ఆమెకు కుడికాలు విరగడంతో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గతంలో కూడా గ్యారేజీలో వర్షం పడిన సందర్భంగా ఏర్పడిన బురద వల్ల పలువురు ఆర్టీసీ ఉద్యోగులు జారిపడి గాయపడినట్లుగా ఉద్యోగులు అసహనం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు గాయపడుతున్న గ్యారేజ్ ప్రాంతాన్ని ఉన్నతాధికారులు మరమ్మతులు చేయలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.